page 29_01 page 29.qxd 28-04-2026 PM 11:09 Page 1


# కర్నూలు | నంద్యాల వార్త

29 ఏప్రిల్ 2026 బుధవారం పేజీలు 4


## శ్రీశైలం ధర్మకర్తల మండలి విస్తృత సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్28,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి 6 వ సమావేశం మంగళవారంనాడు నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానం పరిపాలన భవన సముదాయంలో అజెండాలోని ఆయా అంశాలపైన విస్తృతంగా కొనసాగింది. ఈక్రమంలోనే ఉదయం పాలక మండలి సమావేశం ప్రారంభమవ్వడంతో తిరిగి మధ్యాహ్నం వరకు వాడివేడిగా అంశాలపైన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలోనే శ్రీశైలం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కొందరు సభ్యులు విడియో కాన్ఫరేన్స్ ద్వారా పాల్గోనడం జరిగింది.శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన,తక్కిన పలువురు సభ్యులు,ప్రత్యేక ఆహ్వనీతులు ప్రత్యేక్షంగా ఈ సమావేశంలో పాల్గోన్నారు.ఈ నేపథ్యంలోనే ధర్మకర్తల మండలి సమావేశ అంజెండాలో 22 అంశాలు చర్చించబడ్డాయి.వాటిలో 15 అంశాలను మండలి అమొదం తెలపడం జరిగింది.తక్కిన వాటిలో 5 అంశాలు వాయిదా వేయడం జరిగింది.మిగిలిన 2 అంశాలు తిరస్కరించబడ్డాయి. ఈ సందర్బంగా ఆధ్యక్షులు మాట్లడుతూ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక చర్యలు చేప్పట్టడం జరుగుతోంద న్నారు. క్షేత్రబివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



టోల్‌గేట్ సమీపం నుంచి కుమార సదనం వరకు రూ.24 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు నిర్మించాలని తీర్మానం చేయడం జరిగింద న్నారు. పర్యవరణ పరిరక్షణలో భాగంగా రాబోవు వర్షాకాలంలో క్షేత్రపరిదిలో పలుచోట్ల కనీసం 6వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ధేశించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆయా విబాగాల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఏపిఆర్ఓ కొనసాగింపుపై..
# పాలకమండలిలో.. రసాభాసా..!

: తిరస్కరణకే మొగ్గు చూపిన సభ్యులు..?
: క్షేత్రపాలనాధికారిదే తుది నిర్ణయం..?

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్28,ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో మంగళవారంనాడు జరిగిన పాలకమండలి సమావేశంలో ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ కొనసాగింపుపై రసబసాగా సాగినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ అంశంపై కొద్దిసేపు దేవస్థానం అధికారుల నడుమ పాలకమండలి సభ్యుల నడుమ వాడివేడిగా చర్చా జరిగింది.ఈక్రమంలోనే విధి నిర్వహణలో ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ వ్యవహరించిన తీరుపై కొందరు అధికారులు స్వయానా అభ్యంతరం తెలుపుతూ ఎకరువు పెట్టినట్లు ఉధ్యోగుల్లో వైరల్‌గా మారింది.మరి కొందరు ఉధ్యోగులు వెనుకేసుకోని వచ్చినట్లు కూడా తెలిసింది.తదుపరి కొందరి సభ్యుల్లో కూడా అసంతృప్తి రగులుకొని చివరకు తిరస్కరణకే మొగ్గు చూపినట్లు ఉధ్యోగుల్లో గుసగుసలు వినబడుచున్నాయి.దేవస్థానంకు ఏపిఆర్‌ఓలు అవసరమైతే పత్రిక ముఖంగా నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత కలిగిన స్థానికులకు అవకాశం కల్పిస్తే కూడా బాగుంటుందని సభ్యుల్లో కొందరు సమాలోచన చేసినట్లు సమాచారం.గడువు ముగిసిన ఆవుట్ సోర్సింగ్ ఏపిఆర్‌ఓను తిరిగి విధుల్లో కొనసాగించాలా..? వద్దాఅన్నఅంశంపై క్షేత్రపాల నాధికారిదే తుది నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పాలకమండలి సభ్యులుసూచినట్లు తెలిసింది.క్షేత్రపాలనాదికారి నిర్ణయం గత వైసిపి పెద్దల సిపారస్సులతో ఉద్యోగం దకిౕంచుకున్న గడువు ముగిసిన ఏపిఆర్‌ఓను కొనసాగిస్తూ నిర్ణయం ప్రకటిస్తాడా..? స్థానికంగా అర్హత కలిగిన నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసి పారదర్శకంగా వ్యవహరిస్తాడా అన్న విషయంపై వేచి చూడాల్సి ఉంది.



# సైబర్ నేరాల..ప్రకంపనలు..!

- ఉమ్మడి కర్నూలులో వందల ఖాతాలు సీజ్
- మహారాష్ట్ర సైబర్ నేరాల లావాదేవీల ప్రభావం
- ప్రత్యక్ష, సబ్ ట్రాన్స్‌ఫర్‌ల ఖాతాలు సీజ్
- అమాయక ఖాతాదారులు కూడా ఇబ్బందుల్లో పడుతున్న పరిస్థితి
- ఆన్‌లైన్ బెట్టింగ్, మట్కా ఖాతాలపై ప్రత్యేక నుమానాలు






• వివరాలు 2లో

**ఉమ్మడి కర్నూలు జిల్లాలో బ్యాంకు ఖాతాలు సీజ్ చేస్తున్నారు ఒకటి రెండో కాదు వందలు వేల సంఖ్యలో ఇప్పటికి అకౌంట్లో సీజ్ అయ్యాయి అందుకు కారణం సైబర్ నేరాల ప్రకంపనలే ఎక్కడో సైబర్ నేరాలు చేసిన నేరగాళ్లు ఆ మొత్తాన్ని ఇక్కడి అకౌంట్లకు బదిలీ చేశారు ఆ మేరకు ఉత్తరాది పోలీసులు ఇచ్చిన నోటీసుల మేరకు అకౌంట్లను స్తంభింప చేశారు. అదే క్రమంలో సబ్ ట్రాన్స్ఫర్లు జరిగిన అకౌంట్లు సీజ్ చేయబడ్డాయి. వాటితో పాటు ఆన్లైన్ జూదం ఆడే వారి అకౌంట్లు కూడా సీజయ్యాయి. అంతేగాక వారి అకౌంటు నుంచి స్థానికంగా ట్రాన్సాక్షన్ జరిపిన ఇతరుల అకౌంట్లు కూడా సీజ్ అవుతున్నాయి.**

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో సైబర్ నేరాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు కలకలం రేపుతున్నాయి. మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి వివిధ బ్యాంకు ఖాతాలకు చిన్నచిన్న మొత్తాల్లో నగదు బదిలీ అయిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. అనుమానాస్పద లావాదేవీల నేపథ్యంలో గడచిన ఆరు నెలల కాలంలో వందల సంఖ్యలో ఖాతాలను బ్యాంకులు సీజ్ చేసినట్లు సమాచారం. గత ఏడాది అక్టోబర్‌లో ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు ఖాతాకు మహారాష్ట్ర నుంచి నగదు బదిలీ అయిన ఘటన కీలకంగా మారింది. ఆ లావాదేవీలపై మహారాష్ట్రలోని సహార్ పోలీస్ స్టేషన్ నుంచి సంబంధిత బ్యాంకుకు అధికారిక నోటీసులు అందినట్లు తెలిసింది. ఆ మేరకు బ్యాంకు అధికారులు సంబంధిత ఖాతాను తక్షణమే సీజ్ చేశారు. అయితే అప్పటికే ఆ ఖాతా నుంచి ఇతర ఖాతాలకు పలు లావాదేవీలు జరిగిన కారణంగా, వాటిని కూడా అనుమానాస్పదంగా గుర్తించి సీజ్ చేసినట్లు సమాచారం. ఈ ప్రక్రియలో ప్రత్యక్షంగా సైబర్ నేరగాళ్ల నుంచి నగదు అందుకున్న ఖాతాలే కాకుండా, మధ్యవర్తి ఖాతాల ద్వారా సబ్ ట్రాన్స్‌ఫర్‌ల రూపంలో డబ్బు చేరిన ఖాతాలు కూడా నిర్బంధానికి గురవుతున్నాయి. దీంతో అసలు నేరస్తులతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా, లింక్ టు లింక్ ఆధారంగా అనేక ఖాతాలు విచారణ పరిధిలోకి వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిన్న మొత్తాలుగా నగదు జమ కావడం, ఆ తర్వాత వివిధ ఖాతాలకు విభజించబడటం వంటి

## ప్రజల సమస్యలను పట్టించుకోని కూటమి



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో డీజిల్, పెట్రోల్ కొరత తీవ్రంగా ఏర్పడిన నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, దీనివల్ల సాధారణ ప్రజలు, రైతులు, రవాణా రంగానికి చెందిన వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ సమయంలో డీజిల్ కొరత రైతులకు భారమైన నష్టాలను కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇంధన సరఫరాను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నాయకులు, అనుబంధ విభాగాలు నాయకుల, కార్యకర్తలు పాల్గొనారు...

## మీ రక్షణ.. మా బాధ్యత

**శక్తి యాప్ ప్రతి మహిళ స్మార్ట్ ఫోన్ లో ఉండాలి**

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఆదోనిలో ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణం మీ రక్షణ మా బాధ్యత" అనే నినాదంతో మహిళల పై జరుగుతున్న నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సభలో ప్రతి మహిళ తన ఫోన్‌లో శక్తి యాప్" తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి రాష్ట్రంలో ప్రతి మహిళ తన ఫోన్‌లో "శక్తి యాప్" ఉండాలి, టెక్నాలజీని వినియోగించుకుంటూ తమ రక్షణను మరింత బలోపేతం చేసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు కూడా మహిళలకు చట్టపరమైన హక్కులు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. "శక్తి యాప్" ద్వారా ప్రమాద సమయంలో పోలీసులకు తక్షణ సమాచారం చేరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, స్థానిక మహిళలు, విద్యార్థులు



పెద్దత్రీటౌన్ సీఐ రామలింగమయ్య, వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ నల్లప్ప, వన్ టౌన్ ఎస్సై విజయ్ నాయక్, త్రీ టౌన్ ఎస్ఐ దేవదాస్ పాల్గొని మహిళల భద్రత పై సూచనలు చేశారు

## రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

: ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరి
: పొలం సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లు ఉండకూడదు
: రీసర్వేతో భూ వివాదాల తగ్గింపు, రైతుల హక్కుల బలోపేతం



**కర్నూలు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** జిల్లాలో చేపడుతున్న రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జరుగుతున్న 5వ దశ రీసర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సుమారు 10,542 ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతున్న రీసర్వే పనులను ప్రత్యక్షంగా సమీక్షించి అధికారులకు కీలక సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియలో పొలం సరిహద్దుల నిర్ధారణ, భూమి రికార్డుల సమీక్ష, రోవర్ సాంకేతిక విధానాల వినియోగం వంటి అంశాలను అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, సమయపాలన పాటిస్తూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతుకు వ్యక్తిగతంగా ముందస్తు నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసిన కలెక్టర్, రైతుల సహకారం లేకుండా ఈ ప్రక్రియ విజయవంతం కాదని పేర్కొన్నారు. అందుకే రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా ముందుకు సాగాలని సూచించారు. వేసవి కాలంలో భూములను ఖాళీగా ఉంచకుండా పీఎండీఎస్ విధానంలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో రీసర్వే సమర్థవంతంగా పూర్తైతే భూ సంబంధిత వివాదాలు తగ్గిపోవడంతో పాటు రైతుల హక్కులు మరింత బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** నగరంలో నిర్వహించే పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని ప్రజలు సంతృప్తి చెందేలా విధులు నిర వ్హించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం ఆయన ఆశోక్ నగర్, పాతబస్తి, కల్లూరు ప్రాంతాల్లో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చిన్న, మధ్యస్థాయి కాల్వల్లో ప్రతివారం పూడికతీత పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. మధ్యాహ్నసమయంలో ప్రత్యేకంగా గ్యాంగ్ వర్కర్లతో పూడికతీత పనులు నిర్వహించాలని సూచించారు. పూడికతీత అనంతరం తీసిన వ్యర్థాలను 24 గంటల్లోపు పూర్తిగా తొలగించాలని కమిషనర్ స్పష్టం చేశారు. కార్య క్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, మునిస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై.. జ్వాల నరసింహ స్వామి



**ఆళ్లగడ్డ ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, అహోబిలంలో వైశాఖ మాస నరసింహ జయంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఎగువ అహోబిలంలో ఉదయం శ్రీ జ్వాలా నరసింహ స్వామి వారికి ఉభయ నాచ్చియార్లతో తిరుచ్చిపై ఉత్సవం నిర్వహించారు సాయంత్రం తొట్టి తిరుమంజనం నిర్వహించారు. అనంతరం అశ్వ వాహనం పై దర్శనమిచ్చారు. అలాగే దిగువ అహోబిలంలో ఉదయం ప్రహ్లాద వరద స్వామి వారికీ నవ కళశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం విశేష పూల మాలలతో ప్రత్యేక అలంకారంతో ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ముద్రకర్త కిడాంబి వేణుగోపాలన్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అండ్ జీపిఎ పార్థసారథి, మనియార్ సౌమ్యనారాయణన్, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రికవరీ క్వాటర్ బాటిలను బెల్ట్ షాప్‌కు అమ్మిన ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి

**డోన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త** డోన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న స్వయాన ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి వివిధ కేసులలో రికవరీ అయిన క్వాటర్ బాటల్ బెల్ట్ షాప్ కి విక్రయించిన విదాంతం వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే డోన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో విధులను నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి దాదాపు రెండు సంవత్సరాలుగా పట్టణ ఎక్సైస్ సీఐగా విధులు నిర్వహిస్తున్నారు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వం అధికారం లేక వచ్చిన తర్వాత ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను నిర్వహించడం జరిగింది. అయితే బెల్ట్ షాపులు పైన కూడా ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ బెల్ట్ షాపు వారిని నడ్డి విరుస్తున్నారు ప్రతి బెల్ట్ షాప్ పైన ఎక్సైజ్ సీఐ ప్రతాపం చూపించి వారి నుండి దోచుకున్న కాటికి దోచుకుంది అందులో భాగంగానే వివిధ కేసులలో రికవరీ అయిన క్వాటర్



బాటల్ ను స్వయాన ఎక్సైజ్ సీఐ వారే ప్యాపిలి మండలం పి ఆర్ పల్లి చెందిన సోమనాథ్ అనే వ్యక్తికి రికవరీ అయిన క్వార్టర్ బాటిలను విక్రయించినట్లు నిందితుడు సోమనాథ్ పట్టణ సిఐ కి సమాచారం ఇచ్చారు గత రాత్రి పట్టణ ఎస్ఐ నాగరాజు వాహనాలు తనిఖీ చేస్తుండగా పిఆర్ పల్లి గ్రామం చెందిన సోమనాథ్ అనే వ్యక్తి ఏపీ 26 ఏసి 09 72 నెంబర్ గల కారులో వెళుతుండగా అనుమానం వచ్చినా కారును తనిఖీ చేయగా అందులో 379 క్వార్టర్ బాటిలను స్వాధీనం చేసుకుని సోమనాథ్ ను విచారించగా బాటిలను ఎక్సైజ్ సీఐ ఇచ్చిన నట్లు పోలీసులు లకు వివరించారు పిఆర్ పల్లి లో బెల్ట్ షాప్ ను నిర్వహిస్తున్నానాని సోమనాథ్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషకు తెలిపారు ఈ విషయంపై డి.ఎస్.పి పి శ్రీనివాస్ కు సమాచారం అందించగా డి.ఎస్.పి కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో పిఆర్ పల్లె చెందిన సోమనాథ్ తెలిపిన సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ పైన మరియు సోమనాథ్ పైన కేసును నమోదు చేసినట్లు పట్టణ సీఐ ఇంతియాజ్ భాష తెలిపారు ఎక్సైస్ సీఐపై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ ప్రకటనలో మాట్లాడుతూ డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మిపై వచ్చిన అభియోగంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేపడతామని జిల్లా సూపర్డెంట్ రవికుమార్ తెలిపారు

## వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు.. రూ.50 వేలు విరాళం

**చిప్పగిరి,ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** హోళగుంద మండలం సులువాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి రూ.50,000 వేలు విరాళం అందజేశారు.మంగళవారం సులువాయి వాల్మీకి మహర్షి ఆలయ కమిటీ సభ్యులు చిప్పగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసి వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం అందించాలని కోరారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే విరుపాక్షి తనవంతుగా 50 వేల రూపాయలు విరాళం అందజేశారు.దీంతో ఎమ్మెల్యే వీరుపాక్షికి వాల్మీకి మహర్షి ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.



## నిజాలు రాస్తే హత్యలు చేస్తారా..?

: ఆంధ్రజ్యోతి రిపోర్టర్ హత్య దారుణం
: ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఏప్రిల్ 29న జరిగే ఆందోళనలను జయప్రదం చేయండి

**కర్నూలు సీటీ,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, వీ కోట ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య బాధాకరమని, హత్య చేసిన వారిని,ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ఏపేయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వీ సుబ్బయ్య, కే నాగరాజు,రాష్ట్ర సమితి సభ్యులు డిమాండ్ చేశారు.మంగళవారం వారు మీడియా తో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు.అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని,ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టులపై హత్యలు, దాడులు మాత్రం ఆగడం లేదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి హత్య కు నిరసిస్తూ ఏప్రిల్ 29(బుధవారం)న కర్నూలు జిల్లా వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో మండల, తాలూకా కేంద్రాల్లో ఉన్న జర్నలిస్టులంతా పాల్గొని ఈ హత్యను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి..

: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకంతోనే ఇది సాధ్యం..

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతోనే ఇది సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. ఢిల్లీలో బస్ వరల్డ్ ఇండియా కాన్‌క్లేవ్ 2026 కార్యక్రమంలో కేంద్ర రోడ్డు, రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో కలిసి మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం భారతదేశపు మొత్తం ప్రతిపాదిత పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ 25 శాతానికి పైగా వాటాను కలిగి ఉందని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు రవాణాకు ప్రపంచ కేంద్రంగా భారత్ మారుతోందని, ఇందులో ఏపీ కీలకంగా మారనుందన్నారు. 1,000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం, 6 కార్యాచరణలో ఉన్న ఓడరేవులు ఏపీకి ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే కియా ఇండియా, ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీలు ఏపీలో ఉన్నాయని ఇప్పుడు ఎలక్ట్రిక్ మొబిలిటీ, బ్యాటరీ తయారీ రంగాలపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఏపీ ఈవీ పాలసీ 4.0 పారిశ్రామికవేత్తలను ఎంతో ఆకర్షిస్తుందన్నారు. ఏపీలో ప్రజా రవాణా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వెహికల్స్ వినియోగానికి ఏపీ మద్దతిస్తోందన్నారు.పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తప్పకుండా భాగస్వామ్యం అవ్వాలని మంత్రి టీజీ కోరారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలి..

– ఎమ్మెల్యే గిత్తా



**కొత్తపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతిఒక్క అధికారి కృషిచేయాలని నందికోట్కూర నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కుసుమలత ఎంపీడీవో మేరి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అయా శాఖల అధికారులు గత మూడు నెలల నుండి జరిగిన ప్రగతి నివేదికలు సభ ముందు చదివి వినిపించార. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మండలంలో కోటి యాభై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. సీసీ రోడ్లు నిర్మించడం వల్ల కొంతవరకు డ్రైనేజీ సమస్య తగ్గిందన్నారు. రెవిన్యూ అధికారి ఫారెస్ట్ భూముల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ భూముల విషయంలో నిజమైన రైతులకు భూములు చెందేవిధంగా చేయాలన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ ఉమారాణి, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, కో అప్సన్‌మెంబరు మహమ్మద్ గౌస్, వైస్ ఎంపీపీ జయమ్మ, ఎంపీటీసిలు బాలరాజు, శివన్న, రమిజాబి, ముబినా బేగం, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవస్థాన భూముల వేలం దక్కించుకున్న లీజుదారులు



**కౌతాళం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కౌతాళం మండలం బాపురం గ్రామంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవస్థాన భూముల వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ స్వామి, పోతప్ప స్వామి దేవస్థానాలకు చెందిన భూములు ఈ వేలంలో ఉంచగా, పలువురు పాల్గొని హక్కులను దక్కించుకున్నారు. మొత్తం 22.25 ఎకరాల భూమి రూ.1,38,000కు వేలం జరిగింది. ఎం. పాండు దక్కించుకోగా, 4 ఎకరాల 53 సెంట్ల భూమి రూ.30,500కు హక్కును ఆయనే పొందారు. 7.59 ఎకరాల భూమిని రూ.62,000కు ఎం. ఏసప్ప దక్కించుకోగా, 3 ఎకరాల 80 సెంట్ల భూమిని రూ.16,000కు ఓంకార్ రెడ్డి పొందారు. మిగతా వాళ్ళు కూడా భూమి హక్కు దక్కించుకున్నారు ఈ వేలంపాటను కర్నూలు దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు ఆదోని గ్రూప్ టెంపుల్ సూపర్వైజర్/ఈవో సాయి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శివ మోహన్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఏఏసీ రీ అక్రిడిషన్ ధరఖాస్తు ప్రక్రియపై సమగ్ర అవగాహన ఉండాలి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఎన్ఏఏసీ రీ అక్రిడిషన్ ధరఖాస్తు ప్రక్రియపై వర్సిటి వర్గాలకు సమగ్ర అవగాహన ఉండాలని యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరాజు పిలుపు నిచ్చారు. ఐక్యూఏసీ విభాగం అధ్వర్యంలో ఎన్ఏఏసీ ర్యాంకింగ్ గురించి వర్సిటి సెనెట్ హాల్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తు_న్న సమీక్ష సమావేశానికి ఆయన హాజరయి దిశా నిర్దే్శం చేశారు. యూనివర్సిటి మంచి ఎన్ఏఏసీ ర్యాంకు వచ్చేవిధంగా కలిసికట్టుగా కృషిచేయాల్సిందిగా వర్సిటి అధ్యాపకులకు సూచించారు. వర్సిటిలోని వసతులతో పాటు చేపడుతున్న విద్యావిషయక కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాలు, వివిధ సంస్థలతో కుదుర్చుకున్న అవగాహన ఒప ్పందాల వివరాలను సమగ్రంగా రూపొందించుకోవాలన్నారు. వర్సిటికి సహకరిస్తున్న ఎన్ఏఏసీ అక్రిడిటేషన్‌లో అనుభవమున్న ప్రొఫెసర్ పాల్ క్లి ప్రొఫెసర్ రవిచందు కంచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వివిధ కమిటీలు చేస్తున్న కృషిని పరిశీలించిన ప్రొఫెసర్ పాల్ క్లి, ప్రొఫెసర్ రవిచందు కంచర్ల ఎన్ఏఏసీ అయా కమిటీలకు మార్గదర్శనం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతివిద్యార్థికి సురక్షిత మంచినీరు అందించాలి..



**కర్నూలు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతివిద్యార్థికి సురక్షిత మంచి అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం మనబడి మన భవిష్యత్తు ఫేస్-1 పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు సునయన అడిటోరియంలో విషయ నిపుణులచే డింక్రింగ్ వాటర్ ఫీల్టర్ పనితీరులపై ఒకరోజు కార్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్షా అడిషనల్ కో ఆర్డినేటర్ డా.ఎన్‌బి లోకరాజులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లోకరాజు మాట్లాడుతూ ఆర్ఓ ప్లాంట్‌లో వచ్చే సమస్యలను పరిష్కరించుకోవడానికి అయా కంపెనీల హెల్ప్‌లైన్ నంబర్లు సం ప్రదించాలని సూచించారు. సమ గ్ర శిక్షా సెక్టోరల్ అఫీసర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశ్వవాహనంపై జ్వాలా నరసింహస్వామి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** శ్రీఅహోబిల మఠం పరంపరాధిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అహోబిలంలో వైశాఖ మాస నరసింహ జయంతి బ్రహ్మోత ్సవాల్లో భాగంగా మంగళవారం ఎగువ అహోబిలంలో ఉదయం శ్రీజ్వాలా నరసింహస్వామి వారికి ఉభయ నాచియారులతో తిరుచ్చిపై ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం తొట్టి తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఆశ్వవాహనంపై దర్శనమించారు. అలాగే దిగువ అహోబిలంలో ఉదయం ప్రహ్లాదవరదస్వామివారికి నవకలశ స్వప్న తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం విశేషపూలమాలలతో ప్రత్యేక అలంకారంతో ఉత్సవం నిర వ్హించారు. ఈఉత్సవాల్లో ముద్రకర్త కిడాంబి వేణుగోపాల్ చీఫ్ అడ్మిని స్ట్రేటర్ అండ్ జీపీఏ ప్రార్ధసారథి మణియార్, సౌమ్యనారాయణ్, అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విజయ పాల డైరీ డీలర్ బిచ్చు నాయక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ఆత్మకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** అత్యధికంగా మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పదంతో ప్రజలకు వేసవి దాహితిని తీర్చేందుకు విజయ పాల డైరీ డీలర్ బిచ్చు నాయక్, డి.రామ్ నాయక్ ల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బంజారా సంఘం, లంబాడి హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు టిడిపి పార్టీ గిరిజన జాతి ముద్దుబిడ్డ. ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన ఆర్. రవినాయక్, ఉపాధ్యాయులు జవహర్ నాయక్, సంజీవ నగర్ తండా ఆర్. శివ నాయక్, జే. రామ్ నాయక్, రామ నర్సయ్య, జే రమేష్ నాయకులు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు వేడిమితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తుచేసుకొని విజయ పాల డైరీ డీలర్ బిచ్చు నాయక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు సమాజంలో ప్రతి ఒక్కరు సేవాగుణంతో ముందుకు వచ్చి చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు, ప్రధాన కూడలిలో చలువ పందిరి ల తోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా ముందుకు రావాలని తెలియజేశారు విజయ పాల డైరీ ఆధ్వర్యంలో చేపట్టిన డీలర్ బిచ్చు నాయక్ కు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, సామాజికవేతలు, పలువురు ప్రముఖ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..



**ఆత్మకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారం, ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మే 2వ తేదీ ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్, టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు గోపాల్, లు తెలిపారు . మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించేందుకు 10 ప్రముఖ కంపెనీలు, 800 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారి సుబ్బన్న, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దినకర్, శంకర్ శర్మ, రామనరసయ్య, చిన్న, గోవర్ధన్ రెడ్డి, నాగేంద్రుడు, శరత్, పాల్గొన్నారు.

## మంగంపేట తాండలో శ్రీ తొలిశమ్మ తల్లి దేవ రమహోత్సవం

– విందు కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని ఓబుల్ రెడ్డి కాటసాని తిరుపాల్ రెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అవుకు మండలం మంగంపేట తాండ గ్రామంలో నిర్వహించిన శ్రీ తొలిశమ్మ తల్లి దేవర మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, అవుకు మండలం వైఎస్ఆర్సీపీ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు హాజరయ్యారు. వారు దేవర కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తులతో మమేకమై, ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాట సుంకలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని జయమ్మ



**బనగానపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** అవుకు మండలంలోని లింగం బోడు గ్రామం వద్ద ఉన్న బాట సుంకలమ్మ అమ్మవారి ఆలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి..



**డోన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మహిళా శక్తి దేశానికి ప్రగతి అమ్మాయిల గౌరవిస్తే తల్లిని గౌరవించినట్లే పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా బాల్యవివాహాలను అరికట్టాలని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష శ్రీ శక్తి టీం సిఐ గౌతమి పట్ట ఎస్సై శరత్ కుమార్ రెడ్డి రూరల్ ఎస్సై మమత లు అన్నారు మంగళవారం డోన్ డి.ఎస్.పి కార్యాలయం నుండి ర్యాలీగా చేసి మహిళలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు వంటకే పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదువుకోడానికి మహిళలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు అదేవిధంగా బాల్యవివాహాలు చేయడం వల్ల మహిళలు అనారోగ్యాల గురై చిన్న వయసులోనే మరణాలు చందే అవకాశం ఉంటుందని మహిళలకు సూచించారు అదేవిధంగా ప్రతి మహిళను విద్యావంతులుగా చేయడం ప్రతి తల్లిదండ్రులపై ఉంటుందని సూచించారు మహిళలను గౌరవిస్తే తల్లిని గౌరవించినట్లేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సి న బాధ్యత ఉందన్నారు ముఖ్యంగా బాల్య వివాహాలు చేస్తున్నారని సమాచారం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు మహిళలు చదువుకోవడం వల్ల ఉన్నత స్థాయిలో ఉంటే వారే శ్వాసకితో బ్రతుకుతారని ఎవరికైనా ఆధారపడవలసిన అవసరం ఉండదని మహిళలకు సూచించారు మహిళలు చదువుకునే సమయంలో క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు మహిళల శక్తి దేశానికి ప్రగతి భావించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ సరాపరపై కూటమి ప్రభుత్వం విఫలం



**డోన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ సరపర చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి లు విమర్శించారు మంగళవారము రాష్ట్ర వైసీపీ పార్టీ నేత ఆదేశాల మేరకు పెట్రోల్ బంకు దగ్గర ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ కొరత పైన రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం రాకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు ఇరాన్ అమెరికా దేశాల మధ్య యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశానికి రావలసిన పెట్రోల్ డీజిల్ పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎందుకని విమర్శించారు ఇప్పటికైనా కృత్రిమ కొరతను తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమం లో జడ్పిటిసి బద్దల రాజకుమార్ జిల్లా యూత్ విభాగ అధ్యక్షులు గజేంద్రనాథ్ రెడ్డి పట్టణ మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి సోమేష్ యాదవ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు పట్టణ ఉపాధ్యక్షులు క్వాలిటీ అబ్దుల్లా మిట్ట రవికుమార్ 30 వ వార్డు గడ్డం సురేష్ జాకీర్ హుస్సేన్ దొరపల్లి చిరంజీవి కటికే మహేష్ పెయింటర్ వెంకటేష్ సోంపురం వేమారెడ్డి కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కుమ్మరి రాజు పాలుట్ల రఘురాం డీలర్ కృష్ణ డీలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షికి పత్తికొండ డిఎస్పి నివాళులు..



**వెల్దుర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పాత బస్టాండ్ లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి, తెలుగు తల్లి విగ్రహానికి పత్తికొండ డిఎస్పి బి వెంకటరామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్ధన గట్టు లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన ఆయన వెల్దుర్తి పాత బస్టాండ్ కు చేరుకోగానే వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.ఎం గోపీనాథ్ నాయుడు ఆధ్వర్యంలో పూలమాలవేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డిఎస్పీని వారు శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్, ఎస్ఐ నరేష్, వాల్మీకి సంఘం అధ్యక్షులు గోపీనాథ్ నాయుడు, నాయకులు రామచంద్ర నాయుడు, బోయపాటి శీను, రామకృష్ణ, ఎం శ్రీనివాసులు నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం ఏర్పడుతుంది..!

: పత్తికొండ డిఎస్పి బి.వెంకటరామయ్య



**వెల్దుర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** క్రీడలతో స్నేహభావం ఏర్పడుతుందని పత్తికొండ డిఎస్పి బి వెంకట రామయ్య అన్నారు. మండలంలోని సిద్దనగట్టు గ్రామంలో మంగళ వారం సిద్దేశ్వర స్వామి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు పత్తికొండ డిఎస్పి బి వెంకటరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. డీఎస్పీని గ్రామ పెద్దలు టోర్నమెంట్ నిర్వాహకులు పూర్వ పూల బొకే అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డిఎస్పీని శాలువా పూలమాలలతో వారు ఘనంగా సత్కరించారు. ఈ పోటీలకు దాదాపు 40 జట్లు వచ్చాయని ఆర్ఎస్ రంగాపురం, సిద్దనగట్టు గ్రామాల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. పత్తికొండ డిఎస్పి బి వెంకట రామయ్య, వెల్దుర్తి సర్కిల్ సీఐ పి యుగంధర్, వెల్దుర్తి ఎస్ఐ ఎం నరేష్, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం నాయకులు మాధవస్వామి, బోయపాటి శ్రీను, మధు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రేమ్, శ్రీకాంత్, రామదాసు, భాస్కర్, తొర్రి శేఖర్ మద్దిలేటి మనోహర్ పాల్గొన్నారు

## పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

: డిపో మేనేజర్ చలపతి..



**డోన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని డోన్ డిపో మేనేజర్ చలపతి అన్నారు మంగళవారం ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న ఆర్ ఈ సుదర్శన్ గౌడ్ ను ఘనంగా ఆర్టీసీ డిపోలో సన్మానించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ డ్రైవర్ గాను ఏడి సి టి ఐ డిప్యూటీ సూపరిటెంట్‌గా విధులు నిర్వహించి విరమణ పొందడం దేవుడిచ్చిన వరమని పేర్కొన్నారు. ఇక నుంచి కూడా ఆరోగ్యంగా సుదర్శన్ గౌడ్ ఉండాలని దేవుని ప్రార్థించారు. సహచరుడు విరమణ పొందుతున్నం దుకు ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అందరూ ఆయనని ఘనంగా సన్మానించారు..

## మేడేను విజయవంతం చేయాలి: సిఐటియు రాముడు..

**కోసిగి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిఐటియు కోసిగి మండల నాయకులు రాముడు, వీరేష్‌లు మంగళవారం ప్రకటనలో కోరారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వలు కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికులు సాధించుకున్న హక్కుల చట్టాల్ని నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తున్నన్నాయని ఆరోపించారు. కార్మికులు పోరాటం చేసే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు సంఘం పెట్టుకునే హక్కు, ఇంకా అనేక హక్కులను నీరు గార్చే విధంగా ఈ లేబర్ కోడుల ద్వారా నష్టం చేస్తున్నాయనా ్నరు. మరోపక్క పని గంటలు పని భారం పెంచే ప్రయత్నం జరుగుతోందన్నారు.. ముఖ్యంగా అవుట్ సోర్సింగ్ కాంటాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేయకపోగా తొలగించే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తునన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.. కార్మికులకు నష్టం కలుగించే ఈ ప్రయాత్నాలన్ని మేడే సందర్భంగా కార్మిక వర్గం తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.. స్కీం వర్కర్లకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.. కావున కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మేడే రోజున నిర్వహించే కార్మిక దినోత్సవంలో భారీ ర్యాలి నిర్వహించి కార్మికుల సత్తను చాటాలని పిలుపు నిచ్చారు.. ఇందులో సిఐటియు మహిళా నాయకురాళ్లు హెప్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మి, సుజాత, వెంకటమ్మ, గుర్రం వీరేష్, రంగా, వెంకటేష్, చిన్నన్న, ఉనా ్నరు..

## అధికారుల సమిష్టి కృషితో సమానంగా మండల అభివృద్ధి కృషి చేద్దాం..



**చాగలమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న అనైతిక వాతావరణాలు వీడి మండలమును సమానంగా అభివృద్ధి పరుస్తూ, వర్గ విభేదాలు లేకుండా ప్రతి మనిషికి పని కల్పించాలని మండల సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు కోరారు. మంగళవారం ఎంపీడీవో తాహెర్ హుస్సేన్, అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మండల సమావేశం భవనంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మండలంలో ఈనెల రెండో తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం అయిపోవడంతో ప్రత్యేక అధికారులు ప్రస్తుతం ఉన్న మండల ప్రాదేశిక త్రైమాసిక సభ్యులు మండలాన్ని అభివృద్ధి పదంగా సమిష్టితో కృషి చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించి 20 శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా 10 శాఖలకు సంబంధించిన అధికారులే హాజరు కాగా, విద్యుత్తు ఆరోగ్య, మాతా శిశు సంక్షేమ శాఖ,వెలుగు, రోడ్లు భవనాలు, ఆర్టీసీ శాఖలు గైరా హాజరు కావడం జరిగింది. అనంతరం ఆయా శాఖ అధికారులు మండల అభివృద్ధి కోసం తమ నివేదికలను చదివి వినిపించారు. తాసిల్దార్ పనింద్రుడు మాట్లాడుతూ మండలంలో రి సర్వే కొలతలు జరుగుతున్నాయని అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరుగుతుందని, మండలంలో ఇంధనం కొడతా లేకుండా ఎప్పటికప్పుడు చూస్తున్నామని ఆయన ఎవరని ఇచ్చారు. గ్రామీణ పంచాయతీ రాజ్ ఏ ఈ కొండారెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగకు సంబంధించి 42 వర్కులు మంజూరు వేయాలని ఇందుకోసం రూ 2.62 కోట్ల నిధులు మంజూరయ్యాయి అన్నారు. మండలంలోని ముత్యాలపాడు, చక్రవర్తుల పల్లె, పెద్ద భోదనం, చిన్న భోదనం, ఢీకొత్తపల్లి, జ్ఞానాపురం వంతల నిర్మాణంతోపాటు అంతర్గత సిసి రోడ్లు ఈ నిధులతో చేయడం జరిగిందన్నారు. అలాగే చాగలమర్రి నుండి చిన్న వంగలికి రూ. 4.32 వీటి రోడ్డు, చాగలమరి నుండి కదిరిపురం తండాకు రూ 2.13 కోట్లతో బీటీ రోడ్డు, గొడిగనూరు నుండి, డి వరి పంటకు రూ 2.80 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లతోపాటు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం నుండి 11 గ్రామీణ ఆరోగ్య హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయి అన్నారు. వ్యవసాయ అధికారి రంగా నేతాజీ మాట్లాడుతూ, జూన్ మాసంలో ప్రభుత్వం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయ ఉన్నదని క్వింటా రూ 3699 ఐదు ఎకరాల లోపు ఉన్న సన్నకారు రైతులకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీతో ఇతర రైతులకు 40 సబ్సిడీతో పనిమిట్లు ఇస్తుందన్నారు పశువైద్య అధికారిని డాక్టర్ నందిని చాగలమర్రి మండలంలో 12925 పశువైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి అందులోని పశువులకు నట్టల నివారణ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగిందన్నారు. 950 పశువులకు కృత్రిమ గర్భ గర్భధారణ కింద వ్యాక్సిన్ వేగా 450 దూడలు ఉన్నాయన్నారు. పశువులకు దాన కింద 4 మెట్రిక్ టన్నుల దాన వచ్చిందని 1110 ధర కాగా రూ 530 ఈ దాన సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. పశు రైతులందరూ ఈ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మైనర్ ఇరిగేషన్, తెలుగు గంగ, ఫారెస్ట్ అధికారులు, హౌసింగ్ విద్యాశాఖ అధికారులు తో పాటు పలు నివేదికలను సభ్యులకు వినిపించారు. ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో 19 గ్రామ పంచాయతీలతో పాటు మధిర గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అధికారులను సమన్వయపరిచి నీటి ఎద్దడి లేకుండా నీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు సమిష్టి సమన్వయ కృషితో మండల అభివృద్ధికి పాటుపడాలన్నారు. వేసవిలో కరువు నివారణ చర్యలకు పనులు లేని కారణంగా వలస వెళ్లకుండా ఉండేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని వివక్ష చూపుతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎంపీపీ వీరభద్రుడు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు హుస్సేన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఆశీర్వాదమ్మ మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, డిఈ వెంకటరమణ ఏఈలు జగ్గయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రాంప్రసాద్, నవీన్ విద్యాశాఖ అధికారులు శేషశయనా రెడ్డి న్యాయం తుల హెడ్ కానిస్టేబుల్ రఫీ ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, నరసింహుడు, ఎద్దుల రాజ్యలక్ష్మి, వివిధ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కృతిమ కొరతతో పెట్రోల్-డీజిల్ దోపిడీ



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న పెట్రోల్, డీజిల్ కొరత సహజసిద్ధమైనది కాదని, ఇది పూర్తిగా కృతిమంగా సృష్టించబడిన సంక్షోభమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను సందర్శించిన పార్టీ నాయకులు ప్రస్తుత పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వేలాది పెట్రోల్ బంకుల్లో సుమారు 70 శాతం బంకులు "నో స్టాక్" బోర్డులు ప్రదర్శించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఇదే సమయంలో పొరుగున ఉన్న రాష్ట్రాల్లో సరఫరా సజావుగా కొనసాగుతుండటంతో ఈ కొరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని సంప్రదించగా, సరఫరాలో ఎటువంటి లోటు లేదని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. డీలర్లు ఉద్దేశపూర్వకంగా ఇంధనాన్ని నిల్వ ఉంచడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ధరలు పెరుగుతాయనే ప్రచారం నేపథ్యంలో ముందుగానే నిల్వ చేసి లాభాలు పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కమర్షియల్ అవసరాలకు ఇంధనాన్ని మళ్లించడం కూడా కొరతకు కారణమని అన్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై సమీక్షలు నిర్వహించకపోవడం, ప్రజలకు స్పష్టత ఇవ్వకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సంక్షోభం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, డీజిల్ కొరతతో వ్యవసాయ యంత్రాలు నిలిచిపోవడంతో రబీ పంటల కోతలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఆక్వా రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, మైనారిటీ నాయకులు రసూల్, రియాజ్ అహ్మద్, మాజీ మునిసిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, యూత్ నాయకులు వాల్మీకి రాజు, షబ్బీర్, డిష్ కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల..ప్రకంపనలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నమూనాలు బ్యాంకింగ్ వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. ముఖ్యంగా డియాక్టివ్ లేదా తక్కువ వినియోగంలో ఉన్న ఖాతాలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వినియోగించి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్లైన్ పేకాట, ఆన్లైన్ మట్కా, ఇతర డిజిటల్ జూద కార్యకలాపాల్లో పాల్గొనే వారి ఖాతాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అలాంటి ఖాతాలకు ఆన్లైన్ నిర్వాహకులు జమ చేసే మొత్తం కూడా సైబర్ నేరగాల నుంచి వచ్చే అవకాశాలు లేకపోలేదు. అలాంటి ఖాతాల్లోకి చేరిన కొంత నగదు సైబర్ నేరాలకు సంబంధించినదై ఉండవచ్చనే కోణంలో పరిశీలన సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు జతచేసిన ఖాతాలు కూడా సీజ్ జాబితాలో ఉన్నట్లు సమాచారం. అంతేగాక ఆ అకౌంట్లో నుంచి స్థానికంగా జరిగిన ఇతర ట్రాన్సాక్షన్ల కు సంబంధించిన ఖాతాలను కూడా బ్యాంకర్లు సీజ్ చేశారు. అయితే సమస్య ఇక్కడితో ఆగడం లేదు. ఎలాంటి అక్రమాలకు సంబంధం లేని సాధారణ ఖాతాదారుల ఖాతాలు కూడా పరోక్ష లావాదేవీల కారణంగా సీజ్ అవుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు, అక్కడి నుంచి ఇంకొక ఖాతాకు డబ్బు బదిలీ అవుతూ చివరకు అమాయకుల ఖాతాల్లోకి చేరితే, వారూ విచారణలో ఇరుక్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో తమకు సంబంధం లేని వ్యవహారాల్లోనూ సాధారణ ప్రజలు బ్యాంకింగ్ పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశాలపై బ్యాంకు అధికారులు అధికారికంగా స్పందించేందుకు పెద్దగా ముందుకు రాకపోయినా, ఖాతాదారులు అనుమానాస్పద నగదు బదిలీల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే డబ్బు, అకస్మాత్తుగా జమయ్యే చిన్న మొత్తాలు, ఆన్‌లైన్ లావాదేవీలలో అప్రమత్తత లేకపోవడం భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జనగణనకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి..

**: సచివాలయాల సిబ్బంది నిర్లక్ష్యంపై మండల సభ్యుల మండిపాటు.. : కోసిగి మండల మీట్..**



**కోసిగి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనగణనకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని తహశీల్దార్ వేణు గోపాల్ అనా న్నరు..మంగళవారం కోసిగి సర్వసభ్య సమావేశం ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఎంపిడివో మహబూబ్ బాష ఆధ్వర్యంలో నిర వ్హించారు.. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి స్వీయ గణన చేసుకుంటే సులభంగా ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించవచ్చునా న్నరు.. ముఖ్యంగా మే నెల 1వ తేది నుండి ఇంటింటికి వచ్చే జనగణన సిబ్బందికి గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు తప్పని సరిగా సహకరించి ఎలాంటి ఆటంకాలు కలుగ కుండా చూడాలని కోరారు.. అలాగే గ్రామాల్లోకి వచ్చే జనగణన ఎన్యుమరేటర్లకు అన్ని విషయాలను తెలిపాలని, ఎలాంటి మోహ మాటం లేకుండా వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సక్రమంగా ఇవ్వాలని, మొత ్తం 33 ప్రశ్నలు ఉంటాయన్నారు..వీటిని పూర్తి చేస్తే ఆ ఇంటి గణన అయిపోనట్లేనని తహశీల్దార్ తెలిపారు..తప్పని సరిగా అన్ని విషయాలను సక్రమంగా ఎన్యుమలేటర్ ్లకు తెలిపి సహకరించాలనా న్నరు.. అనంతరం డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్య మాట్లాడుతూ మండలంలో ఎక్కడ చూసిన సచివాలయాలు సరైన సమయానికి తెరవడం లేదనా న్నరు., ముఖ్యంగా సచివాలయాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనా న్నరు.. అంతేకాక జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి జీతంను నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. కాగా పంచాయతీ కార్యదర్శులు సచివాలయాల సిబ్బందిపై దృష్టి సారించి గ్రామస్థాయి అభివృద్ది పనులకు సహకరించాలన్నారు.. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు తిమ్మరాజు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చేసేందుకు కృషి చేస్తామనా న్నరు.. ఇందుకు గ్రామస్థాయిలో అందరు సహకరించాలన్నారు.. ఎక్కడైన తాగునీటి బోరులు, పైప్‌లైనులు పనిచేయక పోతే వెంటనే స్థానిక మండల కార్యాలయంకు తెలపాలన్నానా న్నరు..ఇక ఇంటి నివేశన కోసం గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికి సమాచారం ఫోన్‌ద్వారా అందినట్లయితే వెంటనే గృహ లబ్దిదారులు స్థానిక హౌసింగ్ కార్యాలయంలో సంప్రదించాలని గృహ నిర్మాణ శాఖ ఇంజనీరు స్వరూప్ సభకు తెలిపారు..ఆదోని, ఎమ్మిగనూరు నుండి కోసిగికి సరైన బస్సులు నడవడం లేదని బస్సులను ఆయా డిపోల నుండి నడిపించాలని సభ్యులు కోరారు..మండలంలోని గ్రామాల సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి అయినందుకు ఈ సర్వ సభ్య సమావేశానికి సర్పంచ్‌లు హాజరు కాలేదు. కేవలం ఎంపిటీసీలు, అధికారులు మాత్రమే హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి ఇంచార్జీ ఏపివో ఖాలిక్‌అహ్మద్, పిఆర్ ఏఈ మాలిక్, పిహెచ్‌సి సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఆర్టీసి కంట్రోలర్ కోడి నాగరాజు, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్‌పెక్టర్, ఎంపిటీసీలు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొనా న్నరు..

## రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం..

**– ఆదోని విద్యుత్‌శాఖ ఈఈఓ రవిచంద్రశేఖర్, పత్తికొండ ఈఈఓ. మదన్‌మోహన్**



**మద్దికెర, ఏప్రిల్ 28, ప్రభాతవార్త;** రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు మంగళవారం రూ.1.10 కోట్లతో తయారు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆదోని విద్యుత్‌శాఖ ఈఈఓ రవిచంద్రశేఖర్, పత్తికొండ ఈఈఓ మదన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్యతో అనేక రకాలుగా రైతులు, విద్యుత్ వినియోగదారులు చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని తెలుసుకుని ఉన్నతసా ్థయి అధికారులకు తెలియజేయగా, వారు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను పంపించడం జరిగిందన్నారు. ఇప్పటి నుంచి నాణ్యమైన విద్యుత్ మండలవ్యాప్తంగా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొడ ఈఈఓలు గురురాజు, శారద, ఈ మహమ్మద్‌రఫీ, లైన్‌మెన్ చిట్టిబాబు, వెంకటరమణ, మహానంది, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం సాగుతో అధికలాభాలు



**కొత్తపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్ సాగుతో అధికదిగుబడి గడించవచ్చని ఉద్యానశాఖ అధికారి చందన అన్నారు. ఆమె మంగళవారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో ఉద్యానశాఖ, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పతాంజలి మేనేజర్ రమణారెడ్డి అధ్యక్షతన రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుచేసే అన్నదాతలకు ప్రభుత్వం అన్నివిధాలుగా రాయితీలు కల్పిస్తుందన్నారు. బిందు సేద్యం పరికరాలు కూడ రాయితీపైనే సమకూరుస్తుందన్నారు. తోటలో యాజమాన్య పద్ధతుల ఇతర సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు అందిస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్‌ఫాం సాగుతో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎటువంటి నష్టం వాటిల్లదని పేర్కొంటున్నారు. ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గురించి రైతులకు వివరిస్తున్నారు. కోతుల, పక్షుల బెడద ఉండదని ప్రచారం నిర్వహిస్తు ఆయిల్‌ఫాం సాగుపై అవగాహన కల్పించారు. క్రాప్ మేనేజ్మెంట్ రవళి, రైతు కేంద్ర సిబ్బంది, పిఎఫ్‌ఎల్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మే 1 నుంచి మాత వైష్ణో సమ్మర్ క్యాంప్

**– పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి – క్యాంపు ఆర్గనైజర్ కె.గౌతమి**

**ఆదోనిటౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త;** వేసవికాలంలో సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మే నెల 1వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ఉదయం 9;30 గంల నుంచి మధ్యాహ్నం 12;30 గంటల వరకు మాత వైష్ణో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్యాంపు ఆర్గనైజర్ కె.గౌతమి (లెక్చరర్, మెంటర్, సాఫ్ట్ ట్రైనర్ అండ్ మాస్టర్ మోటివేటర్) మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోని జీఎంసార్‌డే అండ్ రెసిడెన్సియల్ హైస్కూల్‌లో ఈ క్యాంపు ఉంటుందన్నారు. పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్ నుంచి దూరంగా ఉంటూ ఫిజికల్ యాక్టివిటీతో ఎంతో సరదాగా సంతోషంగా బాడీ మైండ్ సోల్ అలైన్‌మెంట్ కోసం, అకాడమిక్స్‌పై మంచి ఫోకస్, ఏకాగ్రత, విల్ పవర్‌తో పాటు స్పిచ్చువల్ డెవలప్‌మెంట్ కోసం ఎంతో అద్భుతంగా రూపుదిద్దుకుందన్నారు. 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు వయస్సు గల పిల్లలకు రోజూ చెప్పదగ్గ శ్లోకములతో పాటు హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలు నేర్పించడం జరుగుతుందన్నారు. అలాగే ఆధ్యాత్మిక చింతనతో పాటు మంచి నడవడికను, పిల్లల్లో అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడానికి ఉపయోగ పడతాయన్నారు. డైలీ రొటీన్ యోగా ఆసనాలు ద్వారా ఫిజికల్ ఫిట్‌నెస్ చేకూరుతుందన్నారు. సృజనాత్మకంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్, వర్లి ఆర్ట్ నేర్పిస్తామన్నారు. వీటితో పాటు సెమినార్ క్లాసెస్, మోటివేషన్ క్లాసెస్ వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఉజ్వల భవిష్యత్‌పై ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9550533398 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆర్‌బికే ఏపీ సీన్‌ఎఫ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**– వ్యవసాయ అధికారి సుమతి**



**రుద్రవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో రైతు సేవా కే ంద్రాల సిబ్బందికి, ఏపీ సిన్‌ఎఫ్ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బోరుబావులు ఉన్న ప్రతిరైతు తప్పనిసరిగా పీఎండిఎస్ అనగా 30 రకాల విత్తనాలు కలిగిన కిట్లను తమ పొలంలో తప్పనిసరిగా వేయించుకునే విధంగా సిబ్బంది రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. ఈసీజన్‌లో వర్షాలు అలస్యం అయినట్లయితే పీఎండిఎస్ కిట్లలో ఉండే ఆకుకూరలు, కూరగాయాలు వాటిద్వారా వచ్చే దిగుబడి ఆదాయం సమకూరగలదని ఆమె అన్నారు. రైతులకు వీటిపై అవగాహన కలిగిస్తు ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని పెంపొందించాలని వీటి ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించి మానవాళికి ఆరోగ్యభద్రతను అందించడానికి తమ వంతు కృషిచేయాలని వ్యవసాయశాఖ సిబ్బందికి, ఏపీసీన్‌ఎఫ్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. లక్షల దిశలో కాకుండా రైతులకు తమవంతుగా పీఎండిఎస్ కిట్లను ఉపయోగించేవిధంగా వెలుగు సిబ్బందితో కలిసి పనిచేయాలని సిబ్బందికి ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో విస్తరణాధికారి రాజు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఏపీసీన్‌ఎఫ్ సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానం కోసం స్థలం కెటాయించాలి

**– వాల్మీకిసంఘం తహశీల్దార్‌కు వినతి**



**పగిడ్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** వాల్మీకులు మృతి చెందిన వారిని దహన సంస్కారాలు చేసేందుకు స్మశానం వాటిక కోసం స్థలం కెటాయించాలనీ కోరుతూ మంగళవారం వాల్మీకి సంఘం (బీసికాలనీ) సభ్యులు తహశీల్దార్ శివరాముడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరకు ఉన్న స్థలం తక్కువగా ఉన్నందున వర్షాకాలంలో మృతిచెందినవారి భౌతికకాయాలను పూడ్చిపెట్టడానికి కానీ దహనం చేయడానికి భూమి పల్లంగా వుండటంతో నీళ్లు అగడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము కావున స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలనీ వాల్మీకి సంఘం నాయకులు పాండు, శ్రీనివాసులు, సురేష్‌నాయుడు, పెద్ద బిచ్చన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేసి ఐసిడిఎస్ సి.డి.పి.ఓ.ను సూపర్‌వైజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కరణం వీరేష్ తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో–కన్వీనర్ నాయుడు మాట్లాడుతు పత్తికొండ మండలంలోని మరియు పట్టణంలోని అనేక అంగన్వాడీ కేంద్రాలు నిభంధనల మేరకు పని చేయడంలేదని, ఇష్టానుసారంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సిడిపిఓ మరియు సూపర్‌వైజర్ పట్టించుకోవడంలేదని, ఇందులో వీరి పాత్ర ఎంతమేరకు ఉందని విచారన చేసి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం సక్రమంగా పంపిణి చేయడంలేదని, రికార్డులు సైతం తారుమారు చేస్తున్నారని ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార పంపిణి పారదర్శకంగా చూడాలని కోరారు. దీనిపై తహాసిల్దార్ స్పందిస్తూ సెంటర్లను తనిఖీలు చేసి తగిన చర్యలు తీసుకుంటామని

## పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

**నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:**



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తుగా వ్యవహరించడం మూలంగా నేడు భారతదేశంలో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ కొరత ఏర్పడిందని దాని మూలంగా హోటల్, చిన్నచిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుఎం. నాగేశ్వరరావు ఆరో పించారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో టి.గోపాలకృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు, వాహానాల యజమానులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అమెరికాకు తలొగ్గిందన్నారు. నేడు తమిళనాడు, కేరళ, వెస్ట్ బెంగాల్, పుదుచ్చేరి తదితర రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోయిన వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుకునేందుకు మోడీ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్పులు చేయబోతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కర్ణ, ఉస్మాన్‌బాష, పాండు, సాజిదాబీ, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 98 జీవో భాధితులకు మద్దతు తెలిపిన లిబరేషన్ పార్టీ



**నందికొట్కూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** గత 34 రోజులుగా తమకు న్యాయం చేయాలని 98 జీవో నీటిముంపు భాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు సంఘీబావం తెలిపారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద డాక్టర్.జయన్న అధ్యక్షతన జరుగు తున్న రిలే నిరాహార దీక్షలు 34 రోజులు అయిన పాలకులు స్పందించక పోవడం దారుణమని, అందరికి వెలుగు నిచ్చేందుకు తమ సర్వస్వం కోల్పోయిన నీటి ముంపు భాధితులైన 674 మంది వెంటనే ఉద్యోగవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కావున ఇప్పటికైన పాలకులు సంభంధిత ఉన్నతాధికారులు స్పంధించి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో లిబరేషన్ పార్టీ వారికి పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి ఆందోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ, నాగేంద్రుడు, జమ్మన్న, మహిళా సంఘం నాయకురాలు ముత్తుజాబి, మణికుమారి, వేల్పుల ఏసన్న, టి.నరసింహులు, లింగాల శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణా తరగతులు

**వెలుగోడు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:**



మండల పరిదిలోని గుంతకందాల గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయశాఖ సిబ్బందికి మరియు ఏపిసిఎన్‌ఎఫ్ క్షేత్ర సహాయక సిబ్బందికి రెండుల రోజుల పాటు మండల వ్యవసాయశాఖ స్వాతి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్‌ఎఫ్ యూనిట్ ఎఫెంటి సుబ్బరాయుడు మాట్లాడుతు ఈ సంవత్సరం రాబోతున్న ఎల్లినో వాతావరణ సమస్యను రైతులు ఏ విధంగా ఎదుర్కోవాలో అందుకు అనుసరించవలసిన విధానాలపై క్షేత్ర స్తాయి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా పెల్లేటిజేషన్ ద్వారా విత్తనాలు వెదజల్లే పద్దతి బీజామృతము ఘనజీవామృతం తయారీ వివిధ రకాల కషాయాలతయారీ వాటి ఉపయోగాలు, ఏటిఎం పద్దతిలో కూరగాయాలుపెంచుకునే విధానం క్షేత్ర సహాయ సిబ్బందికి వివరించారు.

## కామ్రెడ సుదర్శన వర్మ,నాగిరెడ్డిల ఆశయాలను కొనసాగిద్దాం..



**వెలుగోడు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కోసం కష్టజీవుల రాజ్యం కోసం అహర్నిశలు కృషిచేసి చివరికి ప్రాణ త్యాగాలు గావించిన కామ్రెడ్ సుదర్శన వర్మ, నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఏసురత్నం, మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు, వెలుగోడు మాజీ సర్పంచ్ జయపాల్, యాదాటి రవీంద్రుడు, కార్యదర్శి మహమ్మద్ రఫీ, సిఐటియు నాయకులు రామాంజనేయులు, అవాజు నాయకులు నూరుల్లా సుదర్శన వర్మ, నాగిరెడ్డిల సమాదుల దగ్గర పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎర్రజెండాలు ఉన్నంత వరకు వారి సేవలు ఉంటాయని వారు అన్నారు.కష్టజీవుల పక్షాన పేదల పక్షాన ఉన్నారనే కాంగ్రెస్ గుండాలు వారిని హత్య చేయడం జరిగిందన్నారు. మృతి చెందిన కామ్రెడ్ల ఆశయాలకు ముందుండి పోరాటం సలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, నాగమోహన్, ఎర్రబాషా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతి..

**: కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..**



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి టీ స్టాల్ చంద్ర మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికంగా మంచి పేరు సంపాదించిన టీ స్టాల్ చంద్ర గారి మృతి పట్ల పట్టణ ప్రజలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, టీ స్టాల్ చంద్ర గారి మరణంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను కలుసుకుని ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, తమకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. టీ స్టాల్ చంద్ర వ్యాపార రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించడంతో పాటు, సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనేవారని స్థానికులు గుర్తుచేసుకున్నారు. ఆయన సేవలను పలువురు కొనియాడుతూ, ఈ లోటు తీరనిదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్,మార్కెట్ యార్డు చైర్మన్, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని టీ స్టాల్ చంద్ర నివాళులర్పించారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా) ఈ కైంకర్యం జరిపించ బడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## బాలిక అదృశ్యం కేసు నమోదు

**మంత్రాలయం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన షేక్ సమీనబీ(17) ఈనెల 27వ తేదీ నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు షేక్ నూర్‌బాషా, షేక్ యాస్మీన్ మాధవరం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. తాము హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. పెద్ద కుమార్తె షేక్ సమీనబీ(17) మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోందని, ఇటీవల వచ్చిన ఇంటర్ ఫలితాల్లో అన్ని సబ్జెక్టుల్లో షేక్ సమీన బీ ఫెయిల్ అయ్యిందన్నారు. ఇంట్లో ట్యాబ్ ఎక్కువగా చూస్తూ ఉండడం వల్ల తల్లి మందలించిందన్నారు. ఈనెల 27వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన ఇంటి నుంచి వెళ్లిపోయిందని, తిరిగి రాలేదని, ఎక్కడా వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జర్నలిస్టులను ట్రాక్టర్లతో తొక్కించి.. గడ్డపారలతో పొడవండి

**– తుగ్గలి ఏపివో ఉన్మాది వ్యాఖ్యాలు – అవినీతిని ప్రశ్నిస్తే ప్రాణాలు తీయాలని సిబ్బందికి ఆదేశం**

**– విలేకరులెదుటే బరితెగించిన ఏపివో – జర్నలిస్ట్ సంఘాలు తీవ్ర ఆగ్రహం**

**తుగ్గలి,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలిచే నాలుగో స్థంభంపై తుగ్గలి మండల ఉపాధి హామీ హామీ పథకం అదికారి(ఏపిఓ) రామకృష్ణ అమానుషంగా ప్రవర్తించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే సదరు విలేకరులను ట్రాక్టర్లతో గుద్ది..గడ్డపారలతో పొడవండి అంటూ సిబ్బందిని హత్యాకాండకు పురికొల్పడం మండల వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.



**వార్తలు రాస్తే ప్రాణాలు తీస్తారా..? :** మంగళవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటీలతో నిర్వహించిన సమావేశంలో ఏపిఓ రామకృష్ణ నోరు పారేసుకున్నారు. క్షేత్రస్తాయిలో జరుగుతున్న దోపిడిని వార్తా పత్రికలలో ప్రచరిస్తున్న జర్నలిస్టుల పట్ల ఏమాత్రం కనికరం చూపవద్దని, వారిపై భౌతిక దాడులకు తెగబడాలని భ:హిరంగంగానే సిబ్బందిని ఉసిగొల్పారు. గతంలో ఓ విలేకరిపై జరిగిన దాడిని ఉదాహారణంగా చూపిస్తూ అదే పంథాను కొనసాగించాలని చెప్పడం ఆయన నేర ప్రవృత్తికి నిదర్శనమని ఏపియుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్, గౌరవ సహాదారుడు నాగేంద్ర తీవ్రంగా మండిపడ్డారు. మండలంలో ఉపాధి హామీ పనులు అవినీతికి నిలయంగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పేద కూలీలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ అధికారులు, సిబ్బంది జేబులు నింపుకుంటున్నారని, ఈ నిజాలను వెలుగులోకి తెస్తున్న విలేకరులకు శత్రువులుగా చూస్తున్నారని జర్నలిస్టు సంఘాలు ఆరోపిస్తున్నాయి. టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమక్షంలోనే విలేకరుల ఎదుటే ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యాలు చేయడం అధికారుల అరాచక పాలనకు పరాకాష్ట అని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతు ఒక హోదాలో ఉన్న అధికారి హత్యలకు ప్రేరేపించడం అన్యాయమని, ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి అని వారు పేర్కొన్నారు. ఏపివో రామకృష్ణపై తక్షణమే విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తుగ్గలి మండలంలోని విలేకరులకు ఏ ప్రమాదం జరిగిన ఏపివో పూర్తి భాధ్యత వహించాలని జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు. అవినీతి అధికారులను వెనుకేసుకొస్తున్న ఉన్నతాధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఎపియుడబ్ల్యూజె మండల ఉపాధ్యాక్షుడు శేఖర్‌బాబు, గౌరవ సలహాదారుడు రాజు, కార్యదర్శి ఇమాములు, సహాయ కార్యదర్శి హారిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్రం చిత్తశుద్ధి చూపాలి..



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు విపక్ష ఇండియా కూటమి పూర్తి మద్దతు ఇస్తుందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడు తెలిపారు. 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, క్రాంతి నాయుడు, సిటీ అధ్యక్షుడు జిల్లాని భాష, మాలిక్, సయ్యద్ మునీర్ అహ్మద్, వార్డు ఇంచార్జ్ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ, డిలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజకీయాలను ప్రమాదంలోకి నెట్టేస్తోందని విమర్శించారు. దక్షిణ భారతదేశంలో రాజకీయ సంక్షోభానికి దారితీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్రం చిత్తశుద్ధి చూపాలని, ఎన్‌డిఏ కుట్రలను విపక్ష కూటమి అడ్డుకుంటుందని స్పష్టం చేశారు.

04 page 29_04 page 29.qxd 28-04-2026 PM 11:11 Page 1



# హాస్టళ్లను హెల్తీ క్యాంపస్‌లుగా మార్చండి

**: సంక్షేమ వసతి గృహాలను నెట్ జీరో, హెల్తీ క్యాంపస్"లుగా అభివృద్ధి లక్ష్యం**



**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లను "నెట్ జీరో, హెల్తీ క్యాంపస్ "లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్ హాస్టళ్లను నెట్ జీరో మరియు హెల్తీ క్యాంపస్‌లుగా రూపుదిద్దే అంశంపై సంక్షేమ, విద్యుత్, నెడ్‌క్యాప్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నెట్ జీరో ఎనర్జీ, పచ్చదనం పెంపు, నీటి సంరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో రెసిడెన్షియల్ స్కూల్స్‌లో, తదుపరి దశలో సంక్షేమ వసతి గృహాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. విద్యుత్ వినియోగాన్ని అంచనా వేసి సంబంధిత హాస్టళ్లలో సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ, నెడ్‌క్యాప్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. వంటగది వ్యర్థాల నిర్వహణలో భాగంగా వెజిటబుల్ డీకంపోజింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, తడిపొడి వ్యర్థాల వర్గీకరణ ద్వారా సమర్థవంతమైన రీసైక్లింగ్ అమలు చేయాలని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, సోక్‌పిట్స్ ఏర్పాటు చేసి భూగర్భ జలాల పెంపుతో పాటు నీటి పునర్వినియోగం చేపట్టాలని సూచించారు. హాస్టళ్లలో మొక్కలు నాటి పచ్చదనం పెంచడంతో పాటు కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు డీఆర్‌డీఏ, డ్వామా శాఖలు సమన్వయంతో సహకరించాలని ఆదేశించారు. అరికేర వసతి గృహంలో ఇటీవల జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ, కౌన్సిలింగ్ నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ప్రవర్తనపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాల్లోని టాయిలెట్ల మరమ్మత్తులను జూన్ 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించేందుకు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, డ్వామా పీడీ నరసింహారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డీపీవో భాస్కర్, నెడ్‌క్యాప్ అధికారి వీరేంద్ర, రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంధన కొరతపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆగ్రహం

**- సమస్య పరిష్కారం లేకపోతే ఉద్యమానికి హెచ్చరిక**



**బనగానపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** పట్టణంలోని నయారా పెట్రోల్ బంకును మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం పరిశీలించారు. గత ఐదు రోజులుగా నియోజకవర్గంలో డీజిల్, పెట్రోల్ కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో కూటమి ప్రభుత్వంలో బనగానపల్లె నియోజకవర్గంలో ఇలాంటి ఇంధన కొరత ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు దర్శనమివ్వడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ముందుచూపు, విజనరీ అని చెప్పుకునే నాయకత్వం ఎక్కడ ఉందని ప్రశ్నించిన ఆయన, గతంలో కరోనా కష్టకాలంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమర్థంగా పరిస్థితిని ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముందుచూపు లేకపోవడం వల్లే డీజిల్, పెట్రోల్ కొరత ఏర్పడిందని ఆరోపించారు. ఇలాగే ఇంధన కొరత కొనసాగితే వైఎస్ఆర్సీపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, సన్నల జనార్ధన్ రెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి కాటసాని రామకృష్ణారెడ్డి వంగల సురేష్ కుమార్ రెడ్డి గాలి హనుమంతు రెడ్డి కానాల నాగేశ్వరరెడ్డి తిమ్మాపురం సురేష్ రెడ్డి బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్, భానుముక్కల ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపీటీసీ తాహెర్ హుస్సేన్, మాజీ వార్డ్ మెంబర్ సూరి, ఖానిక్, గౌస్ పీరా, కలాం, రాము, మద్దయ్య శంకర్ రెడ్డి యున్నుస్ సుబ్బరాయుడు గౌడ్ తమ్మడపల్లె సుబ్బారెడ్డి గోరంట్ల వెంకటరమణ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా.. మంగంపేట తాండలో.. శ్రీ సంత్ సేవాలాల్ స్వామి దేవ జాతర

**- బంజారా మహిళలతో కలిసి నృత్యం ఆకట్టుకున్న బీసీ ఇందిరా రెడ్డి**



**బనగానపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** అవుకు మండలంలోని మంగంపేట తాండ గ్రామంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ స్వామి మరియు మారెమ్మ తల్లి దేవర జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ జాతరలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బంజారా మహిళలతో కలిసి ఆమె చేసిన సాంప్రదాయ నృత్యం అక్కడి ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గార్గేయపురం చెరువులో డ్రాగన్ బోట్ క్రీడాకారులు వినూత్న నిరసన




**కర్నూల్ హాస్పిటల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కర్నూల్ స్టేడియంలో గల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయి) హాస్టల్‌ను కర్నూలు నుంచి తరలించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా చెరువులోనే బోట్లు నడుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. "హాస్టల్‌ను తరలించవద్దు", "క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు" అంటూ నినాదాలు చేశారు. జిల్లా క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య మాట్లాడుతూ, కర్నూలులో ఉన్న శాయి కేంద్రం క్రీడాకారుల అభివృద్ధికి ఎంతో కీలకమని చెప్పారు. శాయి కేంద్రం తరలింపును తక్షణమే నిలిపివేయాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని క్రీడాకారులు, కోచ్‌లు హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని కర్నూలులోనే హాస్టల్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర చరిత్రలో.. ఒక మైలురాయి.

**ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి**



**ఆదోని ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** గూగుల్ ఏ ఐ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నంలో ఏర్పాటు కావడం ఒక చారిత్రాత్మకమి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. మంగళవారం ఆదోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ డేటా సెంటర్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రానికే కాదు, దేశానికే ఖిగ్రోత్ ఇంజిన్‌ఖి గా మారుతుందని తెలిపారు. "ఇది కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు, ఆసియాలోనే అతిపెద్ద ఏ ఐ హబ్. తర్లువాడలో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రంతో ఏపీ, అంతర్జాతీయ ఐటీ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి..ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీసు లాటి గెలిచింది.. చట్టం ఓడిందా..?

**: అవెంజర్ బైక్ మిస్టరీలో కొత్త మలుపు**
**: రూ.80 వేల సెటిల్మెంట్ ఇచ్చిన సీఐ శ్రీరామ్..**



**ఆదోని క్రైమ్ ,ఏప్రిల్28 ప్రభాతవార్త :** ఆదోనిలో అవెంజర్ బైక్ మిస్టరీ కేసు రోజురోజుకూ కొత్త అనుమానాలకు తావిస్తోంది. బాధితుడికి బైక్ రికవరీ చేస్తామని హామీ ఇచ్చిన పోలీసులు, చివరికి రూ.80 వేల రూపాయలతో సెటిల్మెంట్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. "బండి ఎక్క?" అన్న ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం లేకుండా మిగిలింది. ఈ కేసులో పులివెందుల సీఐ శ్రీరామ్ సోమవారం రాత్రి ఆదోనికి వచ్చి బృందావనం లాడ్జిలో రూమ్ నెంబర్ 110 లో బాధితుడికి రూ.80 వేల రూపాయలు ఇచ్చి సెటిల్మెంట్ చేసినట్లు సమాచారం. అయితే అసలు బైక్ ఏమైంది అన్నదానిపై స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బైక్ దొంగిలించబడిందా? లేదా పోలీసులే ఎవరికైనా అప్పగించారా? లేకపోతే ఆధారాలు మాయం చేయడానికి డిస్మాంటిల్ చేశారా? అనే కోణాల్లో ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ముగింపు: పోలీసుల చర్యలపై పారదర్శకత లేకపోవడం వల్ల "పోలీసు లాటి గెలిచింది.. చట్టం ఓడింది" అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈమిస్టరీపై ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు బయటపెట్టాలనే డిమాండ్ పెరుగుతోంది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ

**: అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు**
**: బ్లాక్ స్పాట్ల గుర్తింపు, గుంతల మరమ్మతులు,**
**: ట్రాఫిక్ నియంత్రణపై కలెక్టర్ ఆదేశాలు**



**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అనంతపురం దిశగా ఉన్న ఎన్‌హెచ్44 రహదారిపై రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రహదారి భద్రతను పెంపొందించాలని సూచించారు. రోడ్డు మరమ్మతుల సమయంలో ఆర్ అండ్ బి, పైపులైన్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ పరిధిలో ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ శాఖలు కలిసి గుంతలను గుర్తించి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారుల పక్కన పెరిగిన చెట్లు, పొదలను తొలగించి డ్రైవర్లకు స్పష్టమైన విజిబిలిటీ కల్పించాలని, ప్రమాద ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కర్నూలు పట్టణంలోని ఆనంద్ టాకీస్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జ్ మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రధాన రహదారి విస్తరణ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్లను క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. ఆర్డీవోలు తమ పరిధిలోని రోడ్ బ్లాక్ స్పాట్లను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుర్తించి నివేదికలు సమర్పించాలని, ట్రాన్స్‌కో పనుల సమయంలో సంబంధిత అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జాతీయ రహదారులపై నిరంతర లైటింగ్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, రాత్రివేళ ప్రమాదాల నియంత్రణలో వెలుతురు కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. డీటీసీ శాంతకుమారి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు రూ.52.30 లక్షలకుపైగా కాంపౌండ్ ఫీజులు వసూలు చేసినట్లు తెలిపారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ పరీక్షలు, రాత్రి దీర్ఘదూర డ్రైవర్ల కోసం ఫేస్ వాష్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఏపీఎస్ఆర్టీసీ, మున్సిపల్, వైద్య, జాతీయ రహదారి శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

# నంద్యాల్లోరసాయన విపత్తుమాక్ డ్రిల్‌కు సన్నాహాలు




**: ఏప్రిల్ 30న ఉడుమాలపురములో అప్ సైట్ డ్రిల్ నిర్వహణ**

**నంద్యాల ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో రసాయక విపత్తులపై అత్యవసర పరిస్థితులను సమర్ధవంతముగా ఎదుర్కొనేందుకు ఈనెల 30వ తేదిన అప్‌సైట్‌మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారలకు అదేశాలు జారీ చేశారు. మంగళవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లోఅమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ రామునాయక్‌తో పాటు సంబందితిత శాఖల అదికారులు పాల్గొన్నారుజిల్లా కలెక్టఉఉ అదేశాల మేరకు సంబందిత శాఖల అదికారులు సమన్వయముతో ఈమాక్ డ్రిల్ నంద్యాల పట్టణానికి సమీపములోని ఉడుమాలపురము గ్రామంలో ఉన్న యస్‌పివైరెడ్డి అగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రాంగణములో జరుగనుంది. అంద్రకప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథార్టి జాతీయ విపత్తు నిర్వహణ అతార్టి సంయుక్త అద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు రసాయక విపత్తు మాక్ డ్రిల్లుతో బాగంగా ఈకార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈమాక్ డ్రిల్‌లో బాగంగా పరిశ్రమల్లో ప్రమాదవశాత్తు ఇతనాల్ లీక్ అయిఅగ్ని ప్రమాదము సంభవించినట్లు ఊహించి అత్యవసర చర్యలు చేపడతారు అటువంటి పరిస్థితులను ఎలా ఎదుర్కొవాలో ఫైర్ మెడికల్ ఇఫ్యక్టరీలు కాలూష్య నియంత్రణ పోలీసు ,రెవున్యు రవాణా,రాష్ట్రం విపత్తు స్పందన దళం తదితర వాఖల అదికారులు సమన్వయముతో కార్యాచరణను ప్రదర్శిస్తారు. రసాయక విపత్తుల సమయంలో అదికారుల సంసిద్దతను అంచనా వేయమడు పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహణ కల్పించడము ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ్యం.

# చిన్నారి ప్రాణాలు కాపాడిన శాంతిరామ్ వైద్యులు

**: లక్షలు కాదు కేవలము అరోగ్యశ్రీతోనే..**




**నంద్యాల ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి :** హైదరాబాదులో కాని వైద్యము ఏకంగా మన జిల్లా అయిన నంద్యాలలోని శాంతిరామ్ అసుపత్రిలో అద్భుతమైన వైద్యము అందించి 7 నెలల చిన్నారిని రెండు నెలలలు కష్టపడి హంసశయ్యపై నుండి సురక్షితముగా ప్రాణాలు కాపాడిన వైనము నంద్యాల శాంతి రామ్ అసుపత్రిలోని పిడియాట్రిక్ డాక్టరు కాపాడి అద్భుతముగా సృష్టించారు. అదికూడా 60నుండి 70లక్షలు ఖర్చు అయ్యె దానిని కేవలము అరోగ్యశ్రీతోనే వైద్యము అందించి మరీ కాపాడారు. వివరాలోకి వెళ్లితే హైదరాబాబుకు చెందిన అమర్‌భాష, మరియు నుస్రత్ దంపతులకు ప్రీమెచ్చూర్ బేబీ (పాప) 7వ ఎనెలలో పుట్టినది కేవముల 620 గ్రాముల బరువుతో అత్యంత క్రిటికల్ కండీషన్‌తో అక్కడ కాదనడముతో నంద్యాల వాంతిరామ్ హస్పటల్‌లో అడ్మిట్ అయ్యారు. పాపకు తీవ్రమైన ఇన్ఫెక్షను (పొట్ట మెదడు) మరియు చాలా తక్కువ రక్తణాల స్థాయి (సుమారు 5000) ఉండటము వల్ల పరిస్థితి క్లిష్టంగా ఉండింది. వాఇంతిరామ్ హస్పటల్ లో ఉన్న డాక్టరమహేశ్‌రెడ్డి మరియువారి టీం పర్యవేక్షణలో వెంటనే ట్రీట్మెంట్ ప్రారంబించి సుమారు రెండు నెలల పాటు యన్ఐసియులో ప్రత్యేకశ్రరద్దతోచికిత్స అందించారు. ఎన్టిఆర్ వైద్య సేవ(అరోగ్యశ్రీ) పథకము ద్వారా ఒక్కకరూపాయ ఖర్చు లేకుండా పాపకు పూర్తి చికిత్స అందించారు ప్రస్తుతము పాప బరువు 1500గ్రామాలు చేరుకుని మంగళవారము సంపూర్ణ అరోగ్యముతో డిశార్జి అయింది. డిశ్చార్జీ ముందు కంటి చెవి. మెదడు గుండె వంటి అన్ని పరీక్షలు నిర్వహించగా పాప అరోగ్యము సాదారణ స్థితిలో ఉందని నిర్ధారించారు. ఇలాంటి కేసులకు కార్పరేట్ హస్పటల్‌లో60నుండి 70లక్షల వరకు ఖర్చు అవుతుందికాని శాంతి రామ్ హస్పటల్లఓ మాత్రము ఉచితంగా ఉత్తమ చికిత్స అందించారు. డెడికేటెడ్ యన్ఐసియు అనుభవజ్ఞులైన పిడియాట్రిక్ డాక్టర్లు 24 గంటలు పర్యవేక్షన తో ఒక్క బేబీకి నర్స్ (ఒన్అన్ ఒన్ కార్) 11మంది నిపుణుల టీమ్‌తో పూర్తి స్థాయి పురిటి మరియు చిన్నపిల్ల వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగ ఖమమానగరమైన హైదరాబాబులోలో కూడా చేయలేని వైద్యము నంద్యాల శాంతిరామ్‌లో చేసి శాంతి రామ్ అసుపత్ర సత్తా చాటారు.




# జనన గణనకు సంబంధించి స్వీయ గణన నమోదు చేసుకోండి

**: ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి**



**ఆదోని ఎప్రిల్, 28 ప్రభాతవార్త :** జన గణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జన గణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన పై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనగణన ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం ఆన్లైన్‌లో స్వీయ గణన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. సంబంధిత సెన్సస్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి ప్రతి కుటుంబం స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా సుమారు 33 ప్రశ్నలు ఉంటాయని, వాటిలో ఇంటిలో సభ్యుల సంఖ్య, ఇంటి నిర్మాణం, వాహనాల సమాచారం, త్రాగునీటి సౌకర్యం, ఇంటి ఫ్లోరింగ్ వంటి ప్రాథమిక అంశాలపై మాత్రమే వివరాలు కోరుతారని స్పష్టం చేశారు. ఈ సమాచారం గోప్యంగా ఉంటుందని, ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను 10 నుండి 15 నిమిషాల్లో సులభంగా పూర్తి చేసుకోవచ్చని, పూర్తి చేసిన అనంతరం ఒక యూనిక్ ఐడి జనరేట్ అవుతుందని తెలిపారు. ఆ ఐడిని ప్రభుత్వం నియమించిన ఎన్యుమరేటర్లకు అందజేస్తే, వారు కేవలం ధృవీకరణ మాత్రమే నిర్వహిస్తారని వివరించారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ప్రజల స్థితిగతులను అర్థం చేసుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో దీనికి ఎటువంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వ్యక్తిగత వివరాలు ఎక్కడా ప్రదర్శించబడవని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 30లోపు స్వీయ గణనను పూర్తి చేసుకోవాలని, అలాగే జనగణన సిబ్బందికి సహకరించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేష ఫణి, ఏ. ఎస్.ఓ వెంకటేశ్వర్లు ,వీఆర్వో రాజశేఖర్ గౌడ్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

# సాధుల వెంకటసుబ్బమ్మ మృతి

**- బీసీ ఇందిరా రెడ్డి నివాళులు**



**బనగానపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన సాధుల వెంకటసుబ్బమ్మ (68) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఆమె నివాసానికి చేరుకుని వెంకటసుబ్బమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వెంకటసుబ్బమ్మ మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# ఉరుకుంద ఈరన్న స్వామి టెండర్ల నిర్వహణ



**కౌతాళం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కౌతాళం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో వివిధ సేవలకు సంబంధించిన టెండర్లను నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ కే. వాణి, కౌతాళం సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో, పర్యవేక్షకులు రాంప్రసాద్ సమక్షంలో టెండర్ ప్రక్రియ జరిగింది. భక్తుల నుంచి సెల్‌ఫోన్లు, బ్యాగులు భద్రపరిచే కాంట్రాక్ట్‌ను రూ.23 లక్షల60 రూపాయలు గంగుల రామిరెడ్డి దక్కించుకున్నారు. అలాగే బియ్యం బేళ్ల టెండర్‌ను రూ.38 లక్షలకు మల్లికార్జున వారు పొందారు. భక్తుల తలనీలాల (వెంట్రుకలు) సేకరణకు సంబంధించిన టెండర్‌ను కేజీకి రూ.12,600 ధరకు మదర్ ఎంటర్‌ప్రైజెస్ బహిరంగ వేలంలో దక్కించుకుంది. ఈ టెండర్ల నిర్వహణ ఆలయ సూపరిడెంట్ వెంకటేశ్వర్లు దేవస్థానం అధికారులు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో జరిగింది.

# ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన కమిషనర్





**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చల్లా ఓబులేసు మంగళవారం ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. నగరాభివృద్ధి ప్రాధాన్యత పనులపై చర్చించారు.

# పేదలకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**



**ఆదోని ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** నిరుపేదలకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుందని అని ఎమ్మెల్యే పార్థసారథి ఉన్నారు. మంగళవారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి క్యాంపు కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 17 మంది లబ్ధిదారులకు గురువారం దాదాపు 5,26,234 లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు ఉపేంద్ర కుమార్ , వెళ్ళాల మధుసూదన్ శర్మ, ఉషారాజు ,బెస్త నాగరాజు,జనసేన నాయకులు రేణువర్మ, పులిరాజు మరియు గ్రామ స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.